మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 140
పేజీలు : 3

శనివారం 12 డిసెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## శివరాజ్ పాటిల్ మృతి పట్ల సీఎం సంతాపం

**టీ మీడియా,డిసెంబర్ 12,హైదరాబాద్:**
మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ నాయకుడు శివరాజ్ పాటిల్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో తన విస్తృత అనుభవంతో, లోక్‌సభ స్పీకర్, కేంద్ర హెూం మంత్రి, గవర్నర్‌గా సహా వివిధ హెూదాల్లో దేశానికి ఆదర్శప్రాయమైన సేవలను అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. మరణించిన నాయకుడి ఆత్మకు శాంతి చేకూరాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు. శివరాజ్ పాటిల్ కుటుంబ సభ్యులకు తన హృదయపూర్వక సానుభూతిని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జన గణనకు రూ.11,718 కోట్లు

- కేంద్రమంత్రివర్గం ఆమోదం
- కుల గణన కూడా అందులోనే



**టీ మీడియా,డిసెంబర్ 12,ఢిల్లీ బ్యూరో :**
కేంద్ర కేబినెట్ 2027 జనాభా లెక్కల నిర్వహణ కోసం ?రూ.11,718 కోట్ల బడ్జెట్?ను ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్? శుక్రవారం తెలిపారు. ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 2026-27ల్లో దేశవ్యాప్తంగా 2 దశల్లో జనగణన జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.వాస్తవానికి 2021లోనే జనగణన జరగాల్సి ఉంది. కానీ ఆనాడు కొవిడ్-19 మహమ్మారి విజృంభించడంతో జనాభా లెక్కల సేకరణను వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో తదుపరి జనగణన 2027లో జరుగుతుందని కేంద్రం వెల్లడించింది. 2027 మార్చి 1ని రిఫరెన్స్ తేదీగా నిర్ణయించింది.భారతదేశంలో 150 ఏళ్లకు పైగా జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది. అందుకు సంబంధించిన రికార్డులు అన్నీ మన వద్ద ఉన్నాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దానికి కొనసాగింపుగా 2027 జనగణన చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మొత్తంగా చూసుకుంటే ఈ జనగణన భారత్?లో 16వది అవుతుంది. స్వతంత్ర్యం వచ్చిన తర్వాత అయితే 8వది అవుతుంది.ఈ జనగణనలో దేశంలోని మొత్తం జనాభా, గృహాలు, సౌకర్యాలు, విద్య, ఆర్థిక కార్యకలాపాలు, వలసలు లాంటి అనేక అంశాల డేటాను సేకరించనున్నారు. వార్డు, గ్రామం, పట్టణం స్థాయిల్లో ఈ జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. 1948 జనాభా లెక్కల చట్టం, 1990 జనాభా లెక్కల నియమాల ఆధారంగా ఈ సెన్సెస్?-2027 జరగనుంది.

**2 దశల్లో జనగణన**
2025 జూన్? 16న విడుదల చేసిన గెజిట్ ప్రకారం, ఈ జనగణన మొత్తం 2 దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశ 2026 ఏప్రిల్?- సెప్టెంబర్? మధ్య జరుగుతుంది. ఆయా రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సౌలభ్యాన్ని అనుసరించి 30 రోజుల వ్యవధిలో ఇది నిర్వహించబడుతుంది. ఈ దశలో హౌస్ లిస్టింగ్?, హౌస్ సెన్సెస్? నిర్వహిస్తారు.రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుంది. ఈ దశలో జనాభా గణన చేస్తారు. అయితే లద్దాఖ్?, జమ్మూకశ్మీర్?, హిమాచల్?ప్రదేశ్?, ఉత్తరాఖండ్? లాంటి మంచు ప్రాంతాల్లో, అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి 2026 సెప్టెంబర్?లో జనాభా లెక్కల సేకరణ చేస్తారు.

**డిజిటల్? జనగణన**
భారత్?లో మొదటిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో జన గణన చేయనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్? తెలిపారు. మొబైల్ అప్లికేషన్స్? (ఆండ్రాయిడ్?, ఐఓఎస్?) ద్వారా డేటాను సేకరించి, దానిని మేనేజ్?మెంట్? అండ్ మానిటరింగ్ సిస్టమ్? పోర్టల్? ద్వారా రియల్ టైమ్?లో పర్యవేక్షించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు స్వయంగా ఎన్యూమరేషన్ చేసుకోవడం కోసం, హౌస్?లిస్టింగ్ కోసం ప్రత్యేక టూల్స్? (హౌస్?లిస్టింగ్ బ్లాక్? క్రియేటర్? వెబ్? మ్యాప్? టూల్?)ను కూడా ప్రవేశపెడుతున్నట్లు ఆయన చెప్పారు.

**కుల గణన కూడా అందులోనే**
ఈ జనాభా లెక్కల సేకరణలో భాగంగానే కుల గణన కూడా చేయాలని గతంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్? కమిటీ నిర్ణయించింది. అందువల్ల ఈసారి కులాల డేటాను కూడా ఎలక్ట్రానిక్? పద్ధతిలో సేకరించనున్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇలా కుల గణన చేపట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.భారత్?లో జనగణన అనేది చాలా పెద్ద విషయం. అందుకే దీనిలో రాష్ట్ర, జిల్లా స్థాయి ఆఫీసర్లు, సూపర్?వైజర్లు, మాస్టర్? ట్రైనర్లు సహా లక్షల మంది ఫీల్డ్? ఫంక్షనరీలు పాల్గొంటారని ఓ అంచనా. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులే ఎక్కువ మంది ఉంటారు. వీరు తమ దైనందిన విద్యా బోధన కార్యకలాపాలు నిర్వహిస్తూనే, అదనంగా ఈ జనగణన కూడా చేయాల్సి ఉంటుంది. అయితే ఈ అదనపు పనికి వారికి గౌరవ వేతనం లభిస్తుంది. దేశంలో మొదటిసారిగా డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కల సేకరణ చేస్తున్నారు కాబట్టి, ఈ డిజిటల్ కార్యకలాపాల పర్యవేక్షణ, డేటా నిర్వహణ కోసం పెద్ద సంఖ్యలో సాంకేతిక సిబ్బందిని నియమించనున్నారు. కనుక వారికి తాత్కాలిక ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.



## అది అనవసర వివాదం

- పార్టీ అధికార ప్రతినిధులపై చంద్రబాబు ఆగ్రహం

**టి మీడియా,డిసెంబర్ 12 , అమరావతి :**
ఇండిగో విమానాల రద్దు అంశంపై రిపబ్లిక్ టీవీ ఛానల్?తో అనవసర వివాదం తెచ్చుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. అసలు ఆ విషయానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం సంబంధం లేదని సీఎం అభిప్రాయపడ్డారు. రిపబ్లిక్? టీవీ మొదటి నుంచీ టీడీపీ పట్ల సానుకూలంగానే ఉందని, అలాంటి ఛానల్?తో ఘర్షణాత్మక వైఖరి తగదని ఆయన అన్నారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధికార ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**చిన్న విషయాన్ని పెద్దది చేశారు**
ఈ వివాదం పెద్దదయ్యే వరకు తనకు దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అధికార ప్రతినిధి దీపక్? రెడ్డి రిపబ్లిక్ టీవీ చర్చకు మరింత కసరత్తుతో వెళ్లి, సమయస్ఫూర్తితో వ్యవహరించి ఉండాల్సిందని, చర్చలో ఆయన చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరాలు తలెత్తినప్పుడు, దానిని అంతటితో ముగించాల్సిందని చంద్రబాబు పేర్కొన్నారు. అనవసరంగా చిన్న విషయాన్ని పెద్దది చేశారు. ఛానల్?ను బహిష్కరిస్తున్నామని చెప్పడం ద్వారా వివాదం మరించ పెంచారు అని సీఎం మందలించారు.

**భవిష్యత్తులో ఇలాంటివి జరగడానికి వీల్లేదు**
రిపబ్లిక్? ఛానల్?ను బహిష్కరిస్తున్నామని పార్టీ తరఫున ఎవరూ చెప్పలేదని అధికార ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకురాగా మనం అలా చెప్పకపోయినా, వారికి అలాంటి అభిప్రాయం కలిగింది కదా! అని ఆయన అన్నారు. టీవీ ఛానల్?లో ఖాళీ కుర్చీ చూపించి, టీడీపీ బహిష్కరించారని అన్నారు కదా? పరిస్థితి అంత వరకు ఎందుకు తీసుకురావాలి? వారితో మాట్లాడి అపోహలు తొలగిస్తే సరిపోయేది కదా! అధికార ప్రతినిధులు పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నామని గుర్తుంచు కోవాలి. తెలిసో తెలియకో వారు చేసే చిన్న తప్పులే పార్టీపై ప్రభావం చూపుతాయి. భవిష్యత్తులో ఇలాంటివి జరగడానికి వీల్లేదు' అని సీఎం స్పష్టం చేశారు.నేను ప్రతి

మిగతా 3లో..

## వణికిస్తున్న చలి పంజా

### మరో రెండు రోజులు ఇదే పరిస్థితి



**టీ మీడియా,డిసెంబర్ 12,హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రవ్యాప్తంగా చలిపులి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్? వాతావరణ శాఖ ప్రకటించింది. సాధారణ కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ అధికారిణి శ్రావణి తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో చలి ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. మరో రెండు రోజులపాటు శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో అలర్ట్?లు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందన్నారు. శీతల గాలులు, పొగ మంచు వల్ల ప్రజలపై చలి తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

**రికార్డు స్థాయిలో పడిపోయిన ఉష్ణోగ్రత**
రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో ప్రధానంగా మన్యం జిల్లాలు గజగజ వణుకుతున్నాయి. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా గిన్నెధరిలో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు రికార్డు స్థాయిలో కనిష్ఠంగా 5.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లోనూ చలి తీవ్రత అధికంగా ఉంది.

**ఆ 13 జిల్లాల్లో 8 డిగ్రీల లోపే**
రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 13 జిల్లాల్లో ఏకంగా 8 డిగ్రీల లోపే నమోదు కావడం తీవ్రతను తెలుపుతోంది. దేశంలోని ఈశాన్య ప్రాంతాల నుంచి గాలులు తెలంగాణ వైపునకు వీస్తున్న కారణంగా చలి తీవ్రత కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణం కన్నా 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించింది. జనగామ మినహా అన్ని జిల్లాల్లోనూ 10 డిగ్రీల లోపు రాత్రిపూట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని సూచించింది. రాష్ట్రంలో ఉన్న 32 జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## టికెట్ ఉన్న వారే మెస్సీ మ్యాచ్‌కు రండి

- రాచకొండ సీపీ సుధీర్‌బాబు
- 5 నిమిషాలు పాటు సీఎం రేవంత్ రెడ్డి మ్యాచ్



**టీ మీడియా,డిసెంబర్ 12,హైదరాబాద్ బ్యూరో :**
ప్రముఖ ఫుట్?బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ హైదరాబాద్? విజిట్ సందర్భంగా భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మెస్సీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇమేజ్?, ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి మ్యాచ్ ఆడుతున్న నేపథ్యంలో స్టేడియం ఆవరణంలో 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.హైదరాబాద్?లోని ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. దీంతో ఆ ప్రాంతంలో భారీ ట్రాఫిక్ ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సుమారు 300 మంది ట్రాఫిక్ పోలీసులను నియమించారు. 1500 మంది లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు ఎస్బీ, సీసీస్, ఎస్వోటీ, ఆక్టోపస్ బలగాలను మోహరించనున్నారు.

**టికెట్ ఉన్న వారే రండి**
మెస్సీ ఈవెంట్ సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్?బాబు ఎ ల ౦ సూచనలు చేశారు. నేటి సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ ఈవెంట్?కు టికెట్లు ఉన్న వాళ్లే రావాలని అన్నారు. స్టేడియంకు వచ్చే వాళ్లు ఎవరైనా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. కార్లలో వచ్చే వారు సీట్లకు తగినంతమంది రావాలన్నారు. పార్కింగ్?కు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. 34 ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. గేట్ నంబరు 1 నుంచి ప్లేయర్లు, వీవీఐపీలకు ఎంట్రీ ఉంటుందని పేర్కొన్నారు.ఈ మ్యాచ్?కు ఇతర దేశాల నుంచి వచ్చే వారూ ఉంటారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రేక్షకులు క్రమశిక్షణ ఉండాలని సీపీ విజ్ఞప్తి చేశారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్?లతో పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. రాచకొండ కమిషనరేట్?లోని కమండ్ కంట్రోల్ సెంటర్?తో పాటు ఐసీసీసీ నుంచి కూడా మానిటర్ చేస్తామని వెల్లడించారు.

**స్టేడియం వద్ద మూడంచెల భద్రత**
మహిళలు భద్రతకు షీటీమ్స్, యాంటీ ఈవ్ టీజింగ్ బృందాలు విధుల్లో ఉంటాయని తెలిపారు. సర్వేలెన్స్ కోసం ప్రత్యేక వాహనాలు ఉంటాయన్నారు. టికెట్లు ఫిజికల్?గా ఉండవు, డిజిటల్ టికెట్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. ఇక్కడ నెటవర్క్ ఇషఘ్య రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. టికెట్లు తీసుకున్న వారు సాయంత్రం 3 గంటలకు ముందే స్టేడియంకి రావాలన్నారు. టికెట్లు లేని వాళ్ళు స్టేడియంకి రావొద్దని అన్నారు. స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇలాంటి ఈవెంట్లు హైదరాబాద్ ఇమేజ్?ను ఇంకాస్త పెంచుతాయని అన్నారు. పిచ్?కి ఏలాంటి ఇబ్బంది లేకుండా హెచ్?సీఏ ఏర్పాట్లు చేస్తుందని పేర్కొన్నారు.

**5 నిమిషాల పాటు సీఎం రేవంత్ రెడ్డితో**
టికెట్లు భౌతికంగా ఎక్కడా ఇవ్వట్లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మ్యాచ్?కు సుమారు 25వేల మంది హాజరవుతారని అంచనాతో ఉన్నామన్నారు. ఈ మ్యాచ్ 20 నిమిషాల పాటు జరుగుతుందని పేర్కొన్నారు. మెస్సీ 5 నిమిషాలు పాటు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మ్యాచ్? ఆడతారు.

### ఎమ్మెల్సీ కవిత

## నేనూ ముఖ్యమంత్రిని అవుతా

**టి మీడియా,డిసెంబర్ 12 , హైదరాబాద్ :**
బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చేసిన అక్రమాలు, దాష్టీకాలను తాను బయటపెడుతుంటే తనపై, తన భర్తపై ఆ పార్టీ(బీఆర్?ఎస్?) నేతలు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ఇకనుంచి అలా చేస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్?తో అంటకాగుతున్నానని తన భర్త



అనిల్ కుమార్, ఏవీ రెడ్డి కలిసి ఉన్న ఫొటోతో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వెకిలి ప్రయత్నాలు చేస్తున్న గుంటనక్కలు జాగ్రత్త అని తీవ్రంగా స్పందించారు. తాను కేవలం టాస్ వేశానని, ఇప్పటికే గెలిచామని టెస్ట్ మ్యాచ్ ముందు ఉందని వ్యాఖ్యానించారు.అధికారంలో ఉన్నపుడు కేసీఆర్?తో పాటు ఎవరితోనైనా ఒక్క పని అయినా అడిగామా అని కవిత ప్రశ్నించారు. వెకిలి ప్రయత్నాలు మానాలని, దమ్ముంటే తాను చేసిన ఆరోపణలకు సమాధానం ఇవ్వాలని అన్నారు. తనకు ఎవరితో అవగాహన లేదని, వ్యాపారాలు లేవని నీతి, నిజాయతీ తనవైపు ఉందని తెలిపారు. వారి లాగా వసూళ్లు చేయలేదు, దోచుకోలేదని, ఉద్యమ సమయంలో నగలు తాకట్టు పెట్టి బతుకమ్మ

## ఇండిగో సంక్షోభం.

### నలుగురు అధికారులు సస్పెండ్



**టి మీడియా,డిసెంబర్ 12 , ఢిల్లీ:**
పర్యవేక్షణలో లోపాల వల్లే ఇండిగోలో సంక్షోభం తలెత్తినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. దీంతో విమానాల భద్రత, కార్యాచరణను పర్యవేక్షించే నలుగురు అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. సంక్షోభం తలెత్తడానికి వీరు విధుల్లో నిర్లక్ష్యం వహించడమే కారణమని, అందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.డీజీసీఏలో కీలక స్థానంలో ఉండే ఫ్లోయ్స్ పని విమాన సంస్థల కార్యకలాపాలను పర్యవేక్షించడం, పైలట్ల శిక్షణ, సర్టిఫికేషన్, భద్రతా ప్రమాణాల అమలు, ఆపరేషనల్ ఆడిట్ల వంటి కీలక అంశాలను పరిశీలించడం. ఇండిగోలో కొనసాగుతున్న పెద్ద ఎత్తున రద్దుల విషయంలో వీరి పాత్రపై ప్రశ్నలు తలెత్తడంతో సస్పెండ్ తీసుకున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.

**ప్రయాణికుల తంటాలు**
శుక్రవారం ఒక్కరోజే బెంగళూరు విమానాశ్రయం నుంచి ఇండిగో 54 విమానాలను రద్దు చేసింది. వీటిలో 31 అరైవల్స్, 23 డిపార్చర్లు ఉన్నాయి. గురువారం అయితే ఢిల్లీ, బెంగళూరు నుంచి 200కు పైగా విమానాలను రద్దు చేసిన విషయం తెలిసిందే.

## లోయలో పడిన ప్రైవేట్ బస్సు

మిగతా 2లో..

## కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

### ప్రధాని, రాష్ట్రపతి సంతాపం



**టీ మీడియా,డిసెంబర్ 12,లాతూర్ :**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్?సభ మాజీ స్పీకర్, కేంద్ర మాజీ హెూం మంత్రి శివరాజ్ పాటిల్ శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. కొంతకాలంగా వయసు సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన మహారాష్ట్ర లాతూర్?లోని తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. పాటిల్ మృతి పట్ల ప్రధాని మోదీ, రాష్ట్రమంత్రి ముర్మ సంతాపం తెలిపారు. ఆయనకు కుమారుడు శైలేష్ పాటిల్, కుమార్తె ఉన్నారు. శివరాజ్ పాటిల్ కోడలు అర్చన ఇప్పుడు బీజేపీలో ఉన్నారు. శివరాజ్ పాటిల్ పంచమశాలి లింగాయత్ వర్గానికి చెందినవారు. 1963లో విజయ పాటిల్‌తో ఆయన వివాహం జరిగింది.శివరాజ్ పాటిల్ 1935 అక్టోబర్ 12న అప్పటి హైదరాబాద్ రాష్ట్రం ( ప్రస్తుత మహారాష్ట్ర, మరాఠ్వాడా ప్రాంతం) లాతూర్ జిల్లాలోని చకూర్ గ్రామంలో జన్మించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో సైన్స్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత ముంబై వెళ్లి, బాంబే యూనివర్సిటీలో న్యాయశాస్త్రం చదివారు.

**1967లో రాజకీయాల్లోకి**
1967లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఆయన అడుగుపెట్టారు. 1972 నుంచి 1980 వరకు రెండు పర్యాయాలు లాతూర్ ఎమ్మెల్యేగా పనిచేశారు. సహాయమంత్రి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, స్పీకర్ వంటి అనేక పదవులను నిర్వహించారు. 1980లో లాతూర్ నియోజకవర్గం నుంచి తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 వరకు ఏకధాటిగా ఏడు లోక్‌సభ ఎన్నికల్లో (1980, 1984, 1989, 1991, 1996, 1998, 1999) విజయం సాధించారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం బీజేపీ అభ్యర్థి రూపతాయ్ పాటిల్ నిలంగేకర్ చేతిలో ఓటమి పాలయ్యారు.

**ప్రధాని రేసులో**
వాస్తవానికి 2004 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఆయనకు కేంద్ర మంత్రివర్గంలో అత్యంత కీలకమైన హెూం మంత్రి పదవి దక్కింది. జూలై 2004లో ఆయన రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోకుండా ఉంటే ప్రధాన మంత్రి అయ్యేవారని అప్పట్లో చర్చ జరిగింది.ఇందిరా గాంధీ ప్రభుత్వంలో రక్షణ శాఖ సహాయ మంత్రిగా, వాణిజ్య శాఖ స్వతంత్ర బాధ్యతలను నిర్వహించారు. ఆ తర్వాత సైన్స్ అండ్ టెక్నాలజీ, అణు శక్తి, ఎలక్ట్రానిక్స్, అంతరిక్షం, మహాసముద్రాల అభివృద్ధి వంటి శాఖల్లో కూడా పనిచేశారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో పర్సనల్,

మిగతా 3లో..

# అచ్చం ఒరిజినల్ మాదిరిగానే..

## కంపెనీ ప్రతినిధులే గుర్తుపట్టలేనంతగా




**టి మీడియా,డిసెంబర్ 12 , అమరావతి :**

కాదేది కల్తీకి అనర్హం అని కేటుగాళ్లు నిరూపిస్తున్నారు. సబ్బులు, షాంపులు, వాషింగ్ పౌడర్లు, కొబ్బరి నూనె, వంట నూనె, గోధుమపిండి వంటి తదితర అన్నింటిలోనూ కల్తీ చేస్తున్నారు. ఆఖరికి నకిలీ సిమెంట్ తయారీని కూడా చేసి బ్రాండెడ్ కంపెనీల పేరుతో అమాయకులకు అమ్మేస్తున్నారు. ఈ నకిలీ అక్రమాలకు సంబంధించి విజిలెన్స్ అధికారుల దాడుల్లో వెలుగు చూస్తున్న విషయాలను చూస్తే ఏది అసలు, ఏది నకిలో తెలియక ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. చివరికి తాము కొన్న వస్తువుపై కంపెనీ లోగో, ఐఎస్ఐ ముద్ర, బార్‌కోడ్, క్యూఆర్ కోడ్ ఉన్నప్పటికీ అది అసలు కాదోమోనని అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**బార్ కోడ్ సైతం ట్యాంపరింగ్**

నాణ్యత కోసం బ్రాండెడ్ వస్తువులను ఆశ్రయించే ప్రజల నమ్మకాన్ని మోసగాళ్లు క్యాష్ చేసుకుంటున్నారు. అచ్చం బ్రాండ్లను పోలి ఉండే నకిలీ వస్తువులనే తయారు చేసి విక్రయిస్తున్నారు. లోగో, ప్యాకింగ్ అన్నీ బ్రాండ్‌నే పోలి ఉండటంతో సామాన్య ప్రజలకు ఏ విధమైన అనుమానం రావడం లేదు. సాంకేతిక సాయంతో బార్ కోడ్‌లను సైతం ట్యాంపరింగ్ చేస్తున్నారు.

**స్థానిక వ్యాపారులతో కుమ్మక్కు**

ఒకవేళ అనుమానం వచ్చి స్కాన్ చేసినా కంపెనీ పేరే చూపించేలా పకడ్బందీగా నకిలీలు తయారు చేస్తున్నారు. ఇటీవల గోరంట్లలో అల్ట్రాటెక్ పేరుతో తయారు చేస్తున్న నకిలీ సిమెంట్ బస్తాలను కంపెనీ ప్రతినిధులు కూడా గుర్తించలేక పోయారంటే కల్తీ ఏ స్థాయిలో చేస్తున్నారనేది అర్థం చేసుకోవచ్చు.తమిళనాడు రాష్ట్రంలోని ప్లాస్టిక్ సంచులు, కవర్లు తయారు చేసే కంపెనీలతో స్థానిక వ్యాపారులు కుమ్మక్కైనట్లు విజిలెన్స్ అధికారులు విచారణలో గుర్తించారు. తమకు కావాల్సిన కంపెనీ పేరు చెబితే చాలు వాళ్లే ప్యాకింగ్ కవర్లు తయారు చేసి ఇస్తున్నారు. అలాగే లేబుళ్లు, స్టిక్కర్లు వందశాతం అసలైన కంపెనీలాగే తయారు చేసి సరఫరా చేస్తుండటం గమనార్హం.

**నకిలీ వస్తువులే జనాలకు విక్రయం**

బెంగళూరుతో పాటు కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో సబ్బులు, షాంపులు, నూనెలు, ఉప్పు, వాషింగ్ పౌడర్లు వంటి నకిలీ వస్తువులు తయారు చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రత్యేక డీలర్లను నియమించుకుని జిల్లాలో సరఫరా చేస్తున్నారు. ఒరిజినల్ కంపెనీల కంటే తక్కువ ధరకు విక్రయిస్తుండటంతో హోల్‌సేల్ వ్యాపారులు నకిలీ వస్తువులనే తెప్పించుకుని జనాలకు విక్రయిస్తున్నారు."గత రెండు రోజుల క్రితం కల్తీ సిమెంటు తయారవుతుందనే సమాచారం మాకు అందింది. అనంతరం దీనిపై విచారణ చేస్తే బ్రాండెడ్ పేర్లతో సిమెంటును కల్తీ చేసి అమ్ముతున్నట్లు తేలింది. ఈ నకిలీ అమ్మకాలకు సంబంధించి తమిళనాడు రాష్ట్రంలోని ప్లాస్టిక్ సంచులు, కవర్లు తయారు చేసే కంపెనీలతో స్థానిక వ్యాపారులు కుమ్మక్కైనట్లు గుర్తించాం. ఈ నకిలీ వస్తువులను గుర్తు పట్టడం కూడా కష్టం. ఎందుకంటే చూసేందుకు నాణ్యమైన వాటిగానే కనిపిస్తాయి. కానీ అవి నకిలీవని గ్రహించేందుకు కాస్త సమయం పడుతుంది"– ప్రసాద్,అనంతపురం జిల్లా విజిలెన్స్? ఎస్పీ

**ఎమ్మార్పీ కంటే తక్కువకు ఇస్తే**

నకిలీలపైనా ఒరిజినల్ కంపెనీకి చెందిన బార్ కోడ్‌లను ముద్రిస్తుండటంతో స్కాన్ చేయడం ద్వారా కనుక్కోలేమని విజిలెన్స్ శాఖకు చెందిన డీఎస్పీ నాగభూషణం అన్నారు. అయితే ఒరిజినల్ బ్రాండ్‌తో పోలిస్తే నకిలీ వస్తువుపై ఉన్న రంగుల్లో కచ్చితంగా తేడా ఉంటుందని ఆయన వివరించారు. మెరిసిపోయే రంగుల్లో ఉండే వస్తువులు నకిలీవి అయ్యే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. వాస్తవ ధర కంటే తక్కువకే ఇస్తామని చెబితే కచ్చితంగా అనుమానించాల్సిందేనని ఈ సందర్భంగా ప్రజలను నాగభూషణం అప్రమత్తం చేశారు.



## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వార్షికోత్సవం

**టీ మీడియా, డిసెంబర్ 12, పెద్దపల్లి :**

పెద్దపల్లి కేంద్రంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెద్దపల్లి బ్రాంచి మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిమేనేజర్ కొటపట్ల అరుణ్ పాల్గొని ముందుగాజ్యోతిప్రజ్వలన చేసిన అనంతరంమాట్లాడుతూ, బ్రిటీష్ పాలకులను ఎదురించి వ్యవస్థాపకులు సోరబ్జి పోచఖానావాలా 1911లో దేశంలో స్థాపించిన మొట్టమొదటి స్వదేశీ బ్యాంకుగా నిలిచి కోట్లాదిమంది భారతీయులకు బ్యాంకు సేవలు విస్తరించాయన్నారు. తమవద్ద సేవింగ్స్, కరెంటు అకౌంట్లు కలిగిన కస్టమర్లకు నాణ్యమైన సేవలందిస్తున్నామని స్పష్టం చేశారు. అతితక్కువ వడ్డీతో బంగారు ఆభరణాలపై రుణాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రజలు సెంట్రల్ బ్యాంకు సేవలను అందిపుచ్చుకోవాలని అరుణ్ కోరారు. వేడుకల్లో బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జంకి నరేష్, పట్టణానికి చెందిన ప్రముఖులు వేముల రాం మూర్తి, నార్ల ప్రకాష్, దేవేందర్ సింగ్, రాజగట్టు, రాజ్ కుమార్, వంగల రవీందర్, సిబ్బంది తొర్లికొండ వినయ్, కత్తి చైతన్య, సజ్జనపు సతీష్, గాజర్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఫామ్‌హౌస్ మద్యం పార్టీ

- బిగ్ బాస్ 9 కంటెస్టెంట్ పై కేసు



**టి మీడియా,డిసెంబర్ 12 , హైదరాబాద్ :**

ఫామ్‌హౌస్‌లో లిక్కర్ చిక్కులు.. బీ కేర్ ఫుల్.. లేదంటే మీరూ కేసుల్లో ఇరుక్కుపోతారు! ఫామ్‌హౌస్ పార్టీలకు వెళ్లే వారికి ఇది అత్యవసర హెచ్చరిక! మీరు కేవలం ఆహ్వానం మేరకు అతిథిగా వెళ్లినా, అక్కడ మద్యం (లిక్కర్) సరఫరా జరుగుతుంటే.. ఆ పార్టీ నిర్వాహకులకు అధికారిక అనుమతి (పర్మిషన్) ఉందో లేదో సరిచూసుకోకపోతే, మీపై కూడా కేసులు నమోదయ్యే ప్రమాదం ఉంది. మొయినాబాద్‌లో జరిగిన తాజా సంఘటన ఇందుకు ఉదాహరణ.?హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి చిక్కం పార్థసారథి మొయినాబాద్‌లోని 'ది పెండెంట్' ఫామ్‌హౌస్‌లో తన పుట్టినరోజు పార్టీని నిర్వహించారు. ఈ వేడుకకు దువ్వాడ శ్రీనివాస్ రావు, మాధురి కూడా అతిథులుగా హాజరయ్యారు. అంతా బాగానే ఉందనుకుంటున్న సమయంలో, రాజేంద్రనగర్ పోలీసులు మెరుపుదాడి చేశారు. పార్టీలో మద్యం సరఫరా అవుతున్నప్పటికీ, అందుకు అవసరమైన ఎక్సైజ్ పర్మిషన్ లేదని తేలడంతో.. అది కాస్తా చట్టవిరుద్ధ కార్యకలాపంగా మారింది. పార్టీకి వెళ్లినవారూ ఇరుక్కుపోయారు. నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా ఈ చట్ట ఉల్లంఘన కేసులో అతిథులుగా హాజరైన దువ్వాడ శ్రీనివాస్, మాధురిపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇది దేశవ్యాప్తంగా ఫామ్‌హౌస్ పార్టీలకు వెళ్లే ప్రతి ఒక్కరికీ ఒక ముఖ్యమైన సందేశాన్ని పంపింది.మీరు ఎవరిదైనా ఫామ్‌హౌస్ పార్టీకి వెళ్లినా.. అక్కడ మద్యం సర్వ్ చేస్తుంటే, ఆ లిక్కర్ పర్మిషన్ ఉందో లేదో నిర్ధారించుకోండి. ఎందుకంటే, నిర్వాహకులు పర్మిషన్ తీసుకోకపోతే, ఆ కేసుల చిక్కుల్లో అతిథులుగా వెళ్లిన మీరూ ఇరుక్కోవాల్సి వస్తుంది. ఫామ్‌హౌస్ పార్టీలకు వెళ్లినప్పుడూ.. భయమెందుకు, జాగ్రత్త! ?సెలబ్రేషన్స్ ఆనందం కొన్ని గంటలే, కానీ కేసుల చిక్కులు మాత్రం జీవితాంతం వెంటాడతాయి. అందుకే, హ్యాపీగా పార్టీ చేసుకోండి%ొ% కానీ 'లీగల్ పర్మిషన్' ఉందో లేదో చెక్ చేసుకోండి.

## సొంత, ఎంపీ నిధులతో అభివృద్ధి చేస్తా

- బిజెపి సర్పంచ్ అభ్యర్థి

**టీ మీడియా, డిసెంబర్ 12 ,ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా అమరచింత మండలం చంద్ర నాయక్ తండ, మూడు తండాల అభివృద్ధికి కృషి చేస్తానని మీ గిరిజన బిడ్డ గా కృష్ణా నాయక్ ను బిజెపి గ్రామ సర్పంచి అభ్యర్థిగా నిలబడ్డాను. మా తాండ గూడెంలో ఎందరో పరిపాలించి తాండాని అభివృద్ధి చేయలేదు మళ్లీ ఇప్పుడు వచ్చి తాండాని బంగారు తాండగా మారుస్తారని హామీ ఇచ్చి మోసం చేయడానికి వచ్చారు. అందుకే మీ ముందుకువస్తున్నారని తాండా మార్పు కోరకు నేను వస్తున్న మీకోసం మీ కృష్ణ నాయక్ నాగుర్తు ఉంగరం గుర్తు, చదువుకున్న వ్యక్తిని యువకుని మీరందరూ సహకరిస్తే మన తాండాని అభివృద్ధి చేస్తా గత కొన్ని సంవత్సరాల తండాలో తాగనీకి నీటి లేని పరిస్థితిలో మా పార్టీ పెద్దలతో మాట్లాడి బోరు వేయించి అవే నీళ్లు మాతాండ ప్రజలు తాగుతున్నాం అడిగిన వెంటనే చంద్రప్పతాండా దీప్లా నాయక్ తాండ మధ్యలో ఐమాక్స్ లైట్ వేయించాం. అధికారం లేకుండా పనులు చేశాం ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీకోసం అహర్నిశలు కష్టపడి తాండాని అభివృద్ధి చేస్తా.నేను గెలిస్తే చంద్రప్ప తండాలో రెండు గుంటల భూమి ఇచ్చి గ్రామపంచాయతీ ఆఫీస్ కట్టిస్తా, మూడు తండాలో విద్యార్థి విద్యార్థినకు గ్రామపంచాయతీ దగ్గర ఫ్రీ ఇంగ్లీష్ ట్యూషన్ చెప్పిస్తా,తండావాసులు యువకులు క్రీడాకారులు ఎవరైనా కబడ్డీ క్రికెట్ అథ్లెటిక్ ప్రావీణ్యం ఉంటే వారికి ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్తా, ఏ అభివృద్ధి కార్యక్రమాట్కనా మూడు తాండాలు కలుపుకొని గ్రామ పెద్దలతో సమీక్షించి పనులు నిర్ణయం తీసుకుంటా,నేను గెలిస్తే పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ హామీ ఇచ్చినట్టు పది లక్షల రూపాయలు మన తండాకు తీసుకువచ్చి నేను ఒక్క రూపాయి ఆశించకుండా మన తాండా ప్రజల కోసం ఖర్చు పెడతానని హామీ ఇస్తున్న, పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ సహకారంతో చంద్రప్ప తండాలో అంగన్వాడి భవనాన్ని నిర్మిస్తాం, తండాలో ప్రతి సంవత్సరానికి ఒకసారి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తాం, చంద్రప్ప తాండ, దీప్లాతాండ లో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి నిర్మాణానికి నా వంతు సహకరిస్తా, దీప్లా తాండ లో సేవాలాల్ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తానని, తుక్యా నాయక్ తండాలో నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామికి ఆలయ నిర్మాణానికి నాలుగు గుంటల భూమి ఇప్పటికే ఇచ్చం అలాగే నా వంతు ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇస్తున్ననానిచెప్పేదే చేస్తాం –చేసేదే చెప్తాం చంద్రప్ప తాండ గ్రామ అభివృద్ధి మా లక్ష్యం జిల్లాలో ఉత్తమ తాండగా తీర్చిదిద్దాం .కృష్ణ నాయక్ ఉంగరం గుర్తు కే మీ ఓటు వేసి వేయించి నన్ను అత్యధిక మెజారితో గెలిపించగలరనికోరారు



## సర్పంచ్ అభ్యర్థి బాలచందర్ ఉంగరం గుర్తుకే ఓటెయ్యండి

### వార్డులలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు

**టీ మీడియా డిసెంబర్ 12, ముదిగొండ**

వెంకటాపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందుల బాలచందర్ ఉంగరం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ యువత గ్రామంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కందుల బాలచందర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను యువత కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువత బంక లక్ష్మయ్య, గంట శ్రీను, చిర్ర శ్రీను, చుంచు వీరబాబు, పల్లె సురేష్, బంక బాలరాజు, మనోజ్, శ్రీకాంత్, నాగబాబు, సునీల్, ఉపేందర్, నగేష్, రాజా, సతీష్, ప్రవీణ్, వెంకటరావు, నాగేశ్వరరావు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీ సర్పంచ్ కావలి గణేష్

**టీ మీడియా, డిసెంబర్ 12,మేడ్చల్:**



దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ పరిధిలోని డబుల్ బెడ్రూం సముదాయంలో క్రైస్తవ సోదర%–%సోదరీమణులు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ పాల్గొని క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సేవా భావాల ప్రతీకగా ఉంటుందని, సమాజంలో ఐక్యతను పెంపొందించే కార్యక్రమాల అవసరాన్ని వివరించారు. సభను సభాధ్యక్షులుగా రెవ్. ఎ.ఎస్. పాల్ నడిపించగా, ముఖ్య ప్రసంగికులుగా అపోం అద్దంకి రంజిత్ ఓఫిర్ ప్రారంభించి, క్రిస్మస్ సందేశంలోని ప్రేమ, క్షమాభావం, శాంతి విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల ప్రేమ్ పటేల్, సిరగల్ల బాబు, దొంతి మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో స్థానిక క్రైస్తవ సమాజ ప్రముఖులు, మహిళలు, యువత, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## ఓబీసీ రిజర్వేషన్లపై బిల్లుకు మద్దతు ఇవ్వండి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ

**టీ మీడియా, డిసెంబర్ 12, పెద్దపల్లి:**



ఓ బి సి రిజర్వేషన్ల సాధనలో భాగంగా టిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రామచంద్ర రాజ్యసభలో ప్రవేశపెట్టిన ప్రైవేట్ బిల్లుకు మద్దతుగా ఇండియా కూటమి ఎన్ డి ఏ ఎంపీలను కలిసి ప్రవేటు బిల్లుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ తో పాటు మనోజ్ గౌడ్ కోమటిపల్లి రాజేందర్ నర్సింగోజు శ్రీనివాస్ లు తెలిపారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు ఓబీసీ రిజర్వేషన్ల సాధన లో భాగంగా శుక్రవారం న్యూఢిల్లీలో పలువురు పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, ఆర్య కృష్ణయ్య ,అంబికా లక్ష్మీనారాయణ ,వీర మస్తాన్రావు ,వద్దిరాజు ,రామచంద్రరాజు ,పార్థసారథి ,పాకసత్యనారాయణ ,నాగరాజు లను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో చట్టం చేయాలని కోరారు. దేశ జనాభాలో 80 కోట్ల పై పడగలిగిన ఓబీసీ జనాభాకు మంత్రిత్వ శాఖ లేకపోవడం సోషనీయమని, కేంద్ర ప్రభుత్వంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ ఆవశ్యకతపై పార్లమెంటు సభ్యులకు వివరించినట్లు తెలిపారు.బిసి రిజర్వేషన్ల సాధనలో 42 శాతం అమలు కాకపోవడం పై కలత చెంది సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదానాన్ని పార్లమెంటు సభ్యులకు తెలిపామని, పార్లమెంటు సభ్యులు సహకరిస్తే దేశంలో ఓబీసీ ఉద్యమం ఉధృతంగా మారి మరో సంపూర్ణ బీసీ విప్లవం రానున్నదని అన్నారు

# లోయలో పడిన ప్రైవేట్ బస్సు

## 9 మంది యాత్రికులు మృతి

**టీ మీడియా,డిసెంబర్ 12,చింతూరు :**



ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలో పడింది. చింతూరు–మారేడుమిల్లి ఘాట్? రోడ్డులో రాజుగారిమెట్ట వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు ప్రయాణ సమయంలో ఇద్దరు డ్రైవర్లు, 35 మంది యాత్రికులు ఉన్నారు. వీరిలో 9 మంది మృతి చెందారు. మరికొందరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఐదుగురు మహిళలు ఉన్నారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనా స్థలికి చింతూరు పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అన్నవరం నుంచి భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులోని యాత్రికులు చిత్తూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. ఘటనా స్థలంలో 3 అంబులెన్స్?లు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను చేపట్టారు.

**రాష్ట్రపతి, ప్రధాని సంతాపం**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ఎక్స్?గ్రేషియాను ప్రధాని మోదీ ప్రకటించారు.

**ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి :**

ఈ రోడ్డు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్? సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు లోయలో పడి యాత్రికులు మృతి చెందడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. ఉన్నతాధికారులు తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

**కేంద్రమంత్రి కిషన్?రెడ్డి సంతాపం**

అల్లూరి జిల్లాలో బస్సు లోయలో పడి పలువురు యాత్రికులు మృతి చెందిన ఘటనపై కేంద్రమంత్రి కిషన్?రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని అన్నారు. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ**

రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్? తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

- శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**టీ మీడియా డిసెంబర్ 12 వనపర్తి ప్రతినిధి:**



రెండవ విడత ఎన్నికల ప్రచారంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం వనపర్తి మండలం లోని పాలు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపిస్తేనే గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.అప్పాయిపల్లి, కీర్యతండా, కాశీంనగర్, కాశీంనగర్ తాండ, చిట్యాల పెద్దగూడెం, దత్తాయిపపల్లి, చందపురం, మెంటేపల్లి, కదుకుంట్ల, కిష్టగిరి, కిష్టగిరి తాండ, పెద్దగూడెం తాండ, నాచ హల్లి తో పాటు పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి ప్రచారీకి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్రంలో మరో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ప్రస్తుతం మూడేళ్లు తాను ఎమ్మెల్యేగా, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా, మల్లు రవి ఎంపీగా ఉంటారని గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనే అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల తీర్పును స్వీకరిస్తా...

- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నూనెటి కృష్ణ

**టీ మీడియా,డిసెంబర్ 12,ముత్తారం:**



ముత్తారం గ్రామ ప్రజల తీర్పును స్వీకరిస్తానని, ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమేననీ ఓటమి చెందిన నిరంతర మీ సేవలో ఉంటూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, యువ నాయకుడు శ్రీను బాబు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నూనెటి కృష్ణ అన్నారు. గురువారం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో తనకు 813 ఓట్లు వేసిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపాడు.తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుకు మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తన గెలుపు కోసం ఎంతో కష్టపడి కృషి చేశారని కొనియాడారు. కొన్ని కారణాలవల్ల ఓటమిపాలైనప్పటికీ, ఓటమి చెందడానికి కారణాలను విశ్లేషించి జరిగిన తప్పులను సరిదిద్దుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని పోయి గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు మండల నాయకుల సహకారంతో పని చేస్తానని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన మాజీ ఎంపిటిసి నీలమ్మ

**టీ మీడియా , ,డిసెంబర్ 12, చిన్నంబావి:**



మండలం, బెక్కెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జోగు నీలమ్మ వారి కుమారుడు జోగు రాజు,మహేష్, శ్రీను,వారి కుటుంబ సభ్యులు మరియు మల్లేశ్వరం వెంకటేష్ శుక్రవారం బీజేపీలో చేరారు. ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రేపు 17 వ తేదీన జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బెక్కెం గ్రామంలో బీజేపీ ఘన విజయం సాధిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిటం బిచ్చన్న, కాంతయ్య, శశిధర్, సుధాకర్,డిఎన్ రాము, బల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, శ్రీను, శ్రీరామ్, గోవింద్, అన్నల్దస్ రాజు, ఈశ్వర్ సాగర్, హరికాంత్, దిడ్డి వెంకటయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పడి పూజలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్

**టీ మీడియా, డిసెంబర్ 12,మేడ్చల్:**



కసాల మోహినిష్ రాజ్ కన్నె స్వామి వారి తల్లిదండ్రులు ఆశీస్సులతో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ బొలిశెట్టి దుర్గారావు ఆహ్వానం మేరకు గార్డెనియా టవర్స్ లో నాగ చంద్ర కోటేశ్వర శర్మ , శ్రీను గురు స్వామి పౌరోహిత్యం లో శ్రీశ్రీశ్రీ నంద్యాల మోహన గురు స్వామి గారి సారథ్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ ,రఘురాం రెడ్డి ,పాండు రంగా, గురు స్వామి గారు,దుర్గారావు స్వామి గారు,కసాల అనిల్ గౌడ్ ,గార ప్రసాద్ రావు ,మాధవ్ గురు స్వామి పాల్గొన్నారు.

# నెత్తురోడిన రోడ్లు

## లారీ బోల్తా - డ్రైవర్ రైలు కిందపడి ఆత్మహత్య

**టి మీడియా,డిసెంబర్ 12 , అమరావతి :**
బాపట్ల జిల్లా కొల్లూరు మండలం దోనెపూడి సమీపంలో కొబ్బరికాయల ఆటో కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను తెనాలి ఆస్పత్రికి తరలించారు. మృతులు కాంతారావు, శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్?గా గుర్తించారు. ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఘటనాస్థలిని పరిశీలించి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

**విచారం వ్యక్తం చేసిన మంత్రి**
బాపట్ల రోడ్డు ప్రమాదంపై మంత్రి గొట్టిపాటి రవి విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

**భయంతో లారీ డ్రైవర్ ఆత్మహత్య**
కర్నూలు జిల్లా ఆదోని మండలంలో లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. బైచిగేరి క్రాస్ సమీపంలో ఆదోని నుంచి ఎమ్మిగనూరు వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న ఐదుగురు గాయపడగా చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. లారీ బోల్తా పడడంతో భయాందోళనకు గురైన డ్రైవర్ లక్ష్మన్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

**అతివేగంతో వెళ్తున్న అదుపుతప్పి**
గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీతానగరం వద్ద అతివేగంతో వెళ్తున్న లారీ అదుపుతప్పి తోపుడుబండ్లను ఢీకొట్టింది. అనంతరం సమీపంలోని ఇళ్లలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో రోడ్డు పక్కన తోపుడుబండ్లతో పాటు పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇళ్లలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.



**బైకును ఢీకొన్న కారు:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో నేషనల్ హైవే 65పై నందిగామ మండలం మునగచర్ల గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు బైకును ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్?పై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**బైక్?ను ఢీకొట్టిన ప్రైవేట్? ట్రావెల్స్? బస్సు**
కడప-కర్నూలు 40వ జాతీయ రహదారిపై నంద్యాల జిల్లా శిరివెళ్ల మెట్ట వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్ బస్సు బైకును ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన నాగయ్య, సుబ్బరాయుడు ద్విచక్ర వాహనంపై శిరివెళ్ల మెట్ట వద్ద మలుపు తిరుగుతుండగా ఆళ్లగడ్డ వైపు వెళ్తున్న బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో నాగయ్య అక్కడికక్కడే మృతి చెందగా, సుబ్బరాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. అంబులెన్స్?లో సుబ్బరాయుడును నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

# సర్పంచ్‌గా గెలిచిన చనిపోయిన అభ్యర్థి




**టి మీడియా,డిసెంబర్ 12 , రాజన్న సిరిసిల్ల :**
సాధారణంగా నామినేషన్ వేసిన వ్యక్తి స్క్రూటినీ తర్వాత కూడా బరిలో ఉండి అకస్మాత్తుగా చనిపోతే.. ఆ ఎన్నిక నిలిపేస్తారు. కానీ అక్కడ మాత్రం అధికారులు ఎందుకో ఎన్నిక కొనసాగించారు. అనూహ్యంగా ఆయన మరణమే.. తన విజయానికి కారణమైందో ఏమో.. విషాదంలో దక్కిన ఆ విజయం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన ఆ ఘటనతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో అధికారులు.. సర్పంచ్ అభ్యర్థి ప్రకటననే హోల్డ్‌లో పెట్టారు. ఉపసర్పంచ్ ను మాత్రమే ప్రకటించి వెనుదిరిగారు. దాంతో అక్కడి సర్పంచ్ ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది.
వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణా ఎన్నికలో.. విషాదంలో విశేషం అందరినీ నిశ్చేష్టుల్ని చేసింది. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన చెర్ల మురళి అనే వ్యక్తి తన నామినేషన్ దాఖలు చేశాక.. ఈ నెల డిసెంబర్ 5న గుండెపోటుతో మృతి చెందాడు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో సాధారణంగా ఎన్నికను నిలిపివేస్తారు. కానీ చింతల్ ఠాణా ఆ విషయాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకోలేదో.. లేక ఇంకేదైనా వెసులుబాటుండేనో తెలియదుగానీ.. ఎన్నికను యథావిధిగా నిర్వహించారు. అయితే మురళి మరణంతో ఆయనపై మరింత సానుభూతి పెరగడంతో మృతుడికే మెజారిటీ ఓట్లు దక్కాయి. దాంతో మృతుడు చెర్ల మురళీ తన సమీప ప్రత్యర్థి పై 370 ఓట్లతో గెలుపొందాడు.కానీ అధికారులు అధికారికంగా ఈ విజయాన్ని ప్రకటించలేదు. ఎందుకంటే చనిపోయిన వ్యక్తి సర్పంచ్‌గా ఎలా ఆ సీటును భర్తీ చేస్తాడన్న మీమాంసతో.. మొత్తంగా చింతల్ ఠాణా ఎన్నికలో సర్పంచ్ ఫలితాన్నే హోల్డ్ లో పెట్టారు. మొత్తం పోలైన 1717 ఓట్లలో మృతుడు చెర్ల మురళికి 739 ఓట్లు రాగా.. బీజేపీ సురువు వెంకటికి 369, కాంగ్రెస్ బలపర్చిన కోలాపురి రాజమల్లుకు 333 ఓట్లు వచ్చాయి. 10 వార్డుల్లో గెలుపొందిన వార్డు సభ్యులు ఉపసర్పంచ్‌గా కుమార్‌ను ఎన్నుకున్నారు. దీంతో ఉపసర్పంచ్‌ను ప్రకటించిన అధికారులు.. సర్పంచ్ ఎన్నికను మాత్రం ప్రకటించకుండా ఎలక్షన్ కమిషన్‌కు నివేదిక సమర్పిస్తామని హోల్డ్‌లో పెట్టారు. . ఎలక్షన్ కమిషన్ నిర్ణయం తర్వాత తదుపరి చర్యలు తీసుకోనున్నారు. కానీ గ్రామస్థులు మాత్రం ఎన్నికపై ప్రకటన చేయాలని డిమాండ్ చేయగా.. ఎలాగోలా అధికారులు స్థానికులను ఒప్పించి బయటపడ్డారు.ఓవైపు చెర్ల మురళి మృతి స్థానికంగా విషాదం రేపితే.. నేటి ఎన్నికలో విజయం దక్కడంతో ఒక విచిత్రమైన పరిస్థితి చింతల్ ఠాణాలో కనిపించింది. విషాదానికి దుఃఖపడుతున్న కాలాన.. విజయం దక్కడంతో ఆ గ్రామస్థులకే ఏం మాట్లాడాలో తెలియని స్థితి ఏర్పడింది. గతంలో ఎప్పుడూ అనుభవం కాని ఒక భిన్నమైన సమస్య అధికారులు తలలు బద్దలు కొట్టుకునేలా చేసింది.

## రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయండి

**టీ మీడియా,డిసెంబర్ 12, ఆత్మకూరు :**
ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రి నందు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో సహాయపడి మంచి సేవకుడు అనిపించు కోవాలని తెలిపారు. ప్రమాద సందర్భంలో సహాయం చేసిన వారిపై ఎలాంటి కేసులు ఉండవని సూచించారు. ప్రమాదం జరిగిన అప్పుడే సహాయ పడితే 50% ప్రమాదాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్య కోసం ఆయుష్మాన్ భారత్ అనే ప్రభుత్వం పథకం తీసుకువచ్చిందని దీని ద్వారా ప్రజలు ఉచిత వైద్యాన్ని పొందవచ్చని సూచించారు.అంతకుముందు వైద్యశాల వైద్యులు కవిత మాట్లాడుతూ రక్తహీనతపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. రక్తహీనత గలవారు,రక్త పరీక్షలు చేయించుకుని పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బార్ అసోసియేషన్ సభ్యులు జీకే రాములు, అశోక్ రావు ,ముక్తేశ్వర్, సీనియర్ న్యాయవాదులు నారాయణ గౌడ్, న్యాయవాదులు ముక్తేశ్వర్, రాంచందర్ జి ,సాయి కృష్ణ, లోక్ అదాలత్ సిబ్బంది స్వప్న, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- సీఐ ప్రసాద్ రావు

**టీ మీడియా,డిసెంబర్ 12,రామగుండం క్రైమ్:**
సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని టూ టౌన్ సీఐ ప్రసాద్ రావు శుక్రవారం సూచించారు.తెలియని లింకులు,అనుమానాస్పద కాల్స్,బ్యాంకు వివరాలు అడిగే సందేశాలను విశ్వసించవద్దని ఆయన హెచ్చరించారు.ఏదైనా సైబర్ సంబంధిత అనుమానం వచ్చిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.ప్రజల్లో అవగాహన పెరగడం ద్వారా మాత్రమే సైబర్ మోసాలను తగ్గించవచ్చని సీఐ ప్రసాద్ రావు తెలిపారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఎమ్మెల్యే కే పి వివేకానంద

**టీ మీడియా, డిసెంబర్ 12,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే పి వివేకానంద శుక్రవారం తన నివాసంలో ప్రజల నుండి వివిధ సమస్యలు, అభ్యర్థనలు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, లైటింగ్ ఇతర సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు.ప్రతి సమస్యను శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులను వెంటనే సంప్రదించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రాధాన్యమని, ఇలాంటి ప్రజా వినతుల కార్యక్రమాలు నియమితంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు.అలాగే తాము జరుపుకునే శుభకార్యాలకు ఎమ్మెల్యే రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలు అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో లీగల్,హెల్ప్ డెస్క్

**టీ మీడియా, డిసెంబర్ 12, పెద్దపల్లి**
జిల్లా,ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభోత్సవ కార్యక్రమాని,జిల్లా జడ్జి సునీత కుంచాల ,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె .శ్రీధర్ తో కలిసి "లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ "ప్రారంభించారు. అనంతరం జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న సేవలు అందరికీ అందేలా చూడాలని, గ్రామీణ ప్రాంత ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి గారితో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ ,మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- సుల్తానాబాద్ జడ్జి దుర్గం గణేశ్

**టీ మీడియా,డిసెంబర్ 12,సుల్తానాబాద్:**
ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శుక్రవారం విశ్వజనీన ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జడ్జి గణేష్ పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి పేషంట్లను అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం అయోష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను గురించి పేషంట్లకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తారని, గర్భిణి స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. పుట్టిన బిడ్డకు ఎప్పటికప్పుడు వాక్సినేషన్ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఏజిపి దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, న్యాయవాది సామల రాజేంద్ర ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సామాగ్రి పంపిణీకి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా,డిసెంబర్ 12,వనపర్తిప్రతినిధి :**
రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న మండలాల్లో పోలింగ్ సిబ్బందికి గందరగోళం లేకుండా పోలింగ్ సామాగ్రి పంపిణీకి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో విడత మండలాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ఈరోజు వనపర్తి, కొత్తకోట మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలతో సందర్శించారు.పోస్టల్ బాలట్ పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు, సిబ్బంది విధుల నిర్వహణను, పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. అదేవిధంగా వనపర్తి, కొత్తకోట మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాలతో పాటు, మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణల్లో శనివారం రెండో విడత ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న వనపర్తి, కొత్తకోట, మదనాపూర్, ఆత్మకూరు, అమరచింత మండలాల్లో పోలింగ్ సిబ్బందికి గందరగోళం లేకుండా పోలింగ్ సామాగ్రి పంపిణీకి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.బృందాలు, గ్రామ పంచాయతీల వివరాలతో రూట్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట కల్లా ఇబ్బందికి సామాగ్రి పంపిణీ ప్రక్రియతో పాటు, లంచ్ పూర్తి చేసి రూట్ల వారీగా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెండో విడతలో పోలింగ్ జరగనున్న ఐదు మండలాల్లో డిసెంబర్ 12వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఎలాంటి ప్రచారం కానీ, ఓటర్ స్లిప్పుల పంపిణీ కానీ చేయడం జరగవద్దన్నారు. ఈ రెండు రోజుల్లో మద్యం, ధన ప్రభావం కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



**ఎన్నికల సిబ్బంది ఓటు వినియోగించుకోవాలి**
వనపర్తి కొత్తకోట ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ ఐడీ) లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు.ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయాలని సూచించారు ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సాయంత్రం ఐదున్నర గంటలకల్లా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ముగించి సీల్ వేసేయాలని సూచించారు. ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి..)

రక్షణ ఉత్పత్తుల మంత్రిగా, తరువాత పౌర విమానయానం, పర్యాటక శాఖల స్వతంత్ర బాధ్యతలు కూడా నిర్వహించారు.

**పాటిల్ హయాంలోనే ముంబై దాడులు- అందుకే రాజీనామా**
2008లో ముంబై ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు పాటిల్ హోంమంత్రిగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయనపై తీవ్రమైన ఒత్తిడి రావడంతో పదవికి రాజీనామా చేశారు. అలాగే, పశ్చిమ బెంగాల్ నందిగ్రామ్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌ను పంపడంలో ఆయన విఫలమయ్యారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఆ సమయంలో నందిగ్రామ్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో అనేకమంది మరణించారు. 2022లో ఒక కార్యక్రమంలో ఆయన భగవద్గీతను జిహాద్‌తో పోల్చడం ద్వారా తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఆ తర్వాత ఆయన దానిపై వివరణ కూడా ఇచ్చారు.

**ప్రధాని, రాష్ట్రపతి, రాహుల్ ట్వీట్లు**
శివరాజ్ పాటిల్ మృతిపట్ల ప్రధానమంత్రి మోదీ, రాష్ట్రపతి ముర్ము, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఎక్స్?లో వేదికగా స్పందించారు. "శివరాజ్ పాటిల్ మరణం బాధాకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ఆయన ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఈ విచారక సమయంలో పాటిల్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి శాంతి" అని రాసుకొచ్చారు.

## ప్రతి హామీలను నెరవేరిస్తా : సర్పంచ్ అభ్యర్థి చంద అరుణ-శంకర్

**టీ మీడియా, డిసెంబర్ 12, పెద్దపల్లి రూరల్:**
పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం సబితం గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో సర్పంచ్ అభ్యర్థి చందఅరుణ - శంకర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ తమ గత పాలనను గుర్తుచేస్తూ, సబ్బితం గ్రామ ప్రజలకు కీలకమైన హామీలు నెరవేర్చడంలో ముందుండి నడిపిస్తానని.గతంలో అనేక పనులు జరిగాయ ని , ఇంకేమైనా పెండింగ్లో ఉంటే అవి కూడా నెరవేరుస్తూ, గ్రామ ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపియగలరని



**గ్రామ అభివృద్ధి బ్రష్టు పట్టింది :** ఈ ఎన్నికల్లో మరోసారి అవకాశంఇస్తే, గ్రామాన్ని మళ్లీ అభివృద్ధి బాట పట్టిస్తామని , మీరు నన్ను గెలిపిస్తే, గతంలో మాదిరిగానే ప్రతిహామీని నెరవేరుస్తా, సబ్బితం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగారోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాను అని -సర్పంచ్ అభ్యర్థి చందా అరుణబిశంకర్ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విశ్వం అబాకస్ ,వేదక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీలు

**టి మీడియా, డిసెంబర్ 12, పెద్దపల్లి:**
పెద్దపల్లి విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో అబాకస్ %ు% వేదాక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి పోటీలు పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. జిల్లాలోని 40 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.మొత్తం 500 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పరీక్షల్లో 31 మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతుల విజేతలుగా ఎంపికయ్యారు. వీరు జనవరిలో జరిగే స్టేట్ లెవల్ పోటీల్లో పాల్గొంటారని విశ్వం ఎడ్యుకేషన్ రీజనల్ హెడ్ వినాయక్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మోటివేషన్ స్పీకర్ శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతటి అన్నయ్య మాట్లాడుతూ పిల్లలకు గణితం అంటే సహజంగానే భయం. అబాకస్ విద్య వల్ల సృజనాత్మకత, జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు, గణితం పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇది భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. శ్వం టీమ్ సభ్యులు ప్రవంతి, సురేందర్, సాగర్, నాగరాజు, కిశోర్, శివ, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.



## అది అనవసర వివాదం

(మొదటిపేజీ తరువాయి..)

అడుగూ ఆచితూచి వేస్తుంటే, మీలో కొందరు ఇష్టానుసారం మాట్లాడేస్తే పార్టీకి నష్టం జరుగుతుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మౌనంగా ఉండటం ఎంత తప్పో, అధికారంలో ఉన్నప్పుడు అనవసరంగా మాట్లాడటం కూడా అంతే తప్పు' అని అన్నారు. టీవీ చర్చలకు, విలేకర్ల సమావేశాలకు ముందస్తు కసరత్తుతో బాగా సిద్ధమై వెళ్లండి అని హెచ్చరించారు. తప్పులకు ఆస్కారం ఇవ్వొద్దు అని సీఎం దిశా నిర్దేశం చేశారు.

**మీకు పార్టీ లైన్? కరెక్ట్?గా రావట్లేదు**
పార్టీ లైన్, ప్రభుత్వ విధానాలపై అధికార ప్రతినిధులకు మార్గనిర్దేశం చేయడంలో వైఫల్యం కనిపిస్తోందని సీఎం పేర్కొన్నారు. వారికి సమాచారం అందించేందుకు ఇద్దరు మంత్రుల్ని, పార్టీ నుంచి ఇద్దరు సీనియర్లను నియమిస్తానని సీఎం చంద్రబాబు చెప్పారు. పార్టీ నాలెడ్జ్ సెంటర్, బ్యాక్? ఆఫీస్ సమర్థంగా పని చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత విభాగాల బాధ్యులకు చంద్రబాబు అక్షింతలు వేశారు. ప్రధాని ఒక మాట చెబితే దాన్ని బీజేపీ శ్రేణులు క్షేత్రస్థాయికి సమర్థంగా తీసుకెళతాయి. ఆ విషయంలో మన పార్టీలో లోపాలు కనిపిస్తున్నాయి అని అన్నారు.పీపీపీ విధానంలో వైద్య కళాశాలల్ని నిర్మించాలన్న ప్రభుత్వ విధానంపై విపక్షం విష ప్రచారం చేస్తుంటే క్షేత్రస్థాయి వరకు సమర్థంగా తిప్పికొట్టాలి కదా? అది కూడా నేనే చూసుకోవాలంటే ఎలా?' అని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార ప్రతినిధులు బాగా పని చేశారని, ఇప్పుడు మరింత బాధ్యతగా, తెలివిగా వ్యవహరించాలని ఆయన సూచించారు. 'రిపబ్లిక్ టీవీ చర్చలో ఆ అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు అది కేంద్రం పరిధిలో అంశమని, వారు దానిని చూసుకుంటారని చెబితే సరిపోయేది' అని సీఎం పేర్కొన్నారు.

## నేనూ ముఖ్యమంత్రిని అవుతా

(మొదటిపేజీ తరువాయి..)

ఆడినట్లు గుర్తు చేశారు. ఎవరు ఏ స్టూడియోల దగ్గరకు వెళ్లి ధర్నాలు చేసి డబ్బులు వసూలు చేశారో తెలుసని అన్నారు.నాకు ఎప్పుడో ఒకప్పుడు టైమ్ వస్తది. దేవుడి దయ ఉంటే ఏదో ఓ రోజున నేనూ ముఖ్యమంత్రిని అవుతా. అప్పుడు 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని అన్యాయాలపై ఆరా తీస్తా. ఎందుకంటే ఈ అన్యాయాలపై ఎవరైనా ప్రశ్నిస్తే వారిని దబాయించి, వారిపై బురద జల్లుతున్నారు, భయపెడుతున్నారు. నేను తప్పు చేయలేదు. ఎవరికీ భయపడను. భగవంతుడు నాకు అవకాశం ఇచ్చినప్పుడు అన్ని బండారాలు బయటకు తీస్తా." - కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీతనపై తప్పుడు ఆరోపణలు చేసినందుకు ఓ న్యూస్? ఛానల్?, ఇద్దరు వ్యక్తులకు కవిత నోటీసులు పంపారు. వారంలోగా క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తానని హెచ్చరించారు. హరీశ్?రావు, బీఆర్?ఎస్? అనుకుంటున్నట్లే అందరూ అదే మాట్లాడుతున్నారని అన్నారు. మాధవరం కృష్ణారావు ప్రస్తావించిన భూమితో 2019 నుంచే తన భర్తకు ఎలాంటి సంబంధం లేదని కవిత స్పష్టం చేశారు. 2022లో బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో భూ బదలాయింపు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు.కేటీఆర్? సంతకం పెట్టి ప్రభుత్వ భూమి ఇచ్చారని మాధవరం కృష్ణారావు తప్పు పడుతున్నారా అని కవిత ప్రశ్నించారు. 2023 అక్టోబరు 07వ తేదీన కూడా భూబదలాయింపు కోసం మాధవరం కృష్ణారావు బంధువుకు అనుమతి ఇచ్చారన్నారు. ఏవీ రెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్?రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయని పొద్దున లేస్తే కేటీఆర్? వద్ద ఉంటారు, ఎవరి బినామీ అని ప్రశ్నించారు. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి వెనక ఉండి గుంట నక్క ఆడిస్తోందని, ఆ సంగతి కూడా చెబుతానని కవిత అన్నారు. కృష్ణారావు కుమారుడు డైరెక్టర్?గా ఉన్న ప్రణీత్?, ప్రణవ్? కంపెనీల్లో కంపెనీ నిర్మించిన విల్లాలు అన్నీ కబ్జాలేనని, వెంచర్? మధ్యలో ఉన్న పది ఎకరాల చెరువు ఆరు ఎకరాలకు ఎలా వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్?రెడ్డి, హైడ్రా దమ్ముంటే వెళ్లి ఆ చెరువు సంగతి చూడాలని డిమాండ్? చేశారు.

**తప్పిదాలు కేసీఆర్?కు తెలిసి జరిగాయా లేదా ఆయనకే తెలియాలి**
కేటీఆర్? హయాంలో చెరువుల అభివృద్ధి పేరిట కొన్నింటిని మింగేశారని కవిత ఆరోపించారు. పదేళ్ల బీఆర్?ఎస్? పాలనలో తనకు ఏం సంబంధం లేదని, ఐదేళ్లు ఎంపీగా ఉన్నప్పుడు దిల్లీ, నిజామాబాద్?కు పరిమితం అయ్యానన్నారు. తనపై అనవసరంగా నోరు పారేసుకుంటే తోలు తీస్తానని, కాళ్లు విరగ్గొడతానని చెప్పారు. నన్ను పార్టీ నుంచి బయటకు వెళ్లగొట్టారు కదా ఇంకా కళ్లు చల్లారలేదా అని ప్రశ్నించారు. నల్లాల్లో నల్లగా నీళ్లు వస్తున్నాయని ఇంత అందమైన హైదరాబాద్?ను అద్భుతంగా చేశామని కేటీఆర్?, రేవంత్?రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని ఆక్షేపించారు. తప్పిదాలు కేసీఆర్?కు తెలిసి జరిగాయా లేదా ఆయనకే తెలియాలని ఆమె వ్యాఖ్యానించారు.